## 9

# అష్షూరు: ధ్వంసంచేసేవాడు ధ్వంసమయ్యాడు[11]

## (యెషయా 10:5-34)

యెషయా తన గమనాన్ని తరువాత అష్షూరు వైపుకు త్రిప్పినాడు. ఇశ్రాయేలుపై, తాను సాధించిన విజయం గురించి అష్షూరు ఏ విధంగా పొంగిపోనవసరం లేనే లేదు అని యెషయా ప్రకటిస్తున్నాడు. వారు తాత్కాలికంగా దేవుడు వాడుకున్న పనిముట్టు మాత్రమే; వాళ్ళ దురుసుతనానికి క్రూరత్వానికి వారు శిక్షపొందాల్సిందే. చరిత్రను మనిషి కాదు కంట్రోల్ చేసేవాడు దేవుడు సుమా! Paul Butler గారు యిలా వ్రాస్తున్నాడు,

> పాత నిబంధనలో దేవుని యొక్క గొప్ప తనాన్ని, శక్తిసామర్థ్యాలను, సార్వభౌమత్వాన్ని వెల్లడి చేసే పాఠ్యభాగమిదే. అంతేకాదు మానవుని తన హస్తగతం చేసుకొని ఆటలాడిస్తున్న దుష్ట పాతాళ శక్తులపై ఆయన దెబ్బతీసిన సందర్భం సదరు ప్రణాళికను వ్యక్తం చేసే భాగంగావుంది. దేవుడైన యెహోవా తన రక్షణ విమోచన ప్రణాళికను కార్య రూపంలో పెట్టడానికి మనుషుని ఎలా వాడుకుంటాడో అన్నదే ఒక గొప్ప శుభవార్తగా మిగిలిపోయింది.[2]

### అష్షూరు, దేవుని చేతిలో పనిముట్టు (10:5–11)

అష్షూరీయులకు శ్రమ
వారు నా కోపమునకు సాధనమైన దండము
నా దుడ్డుకఱ్ఱ నా ఉగ్రత వారిచేతిలో ఉన్నది.
భక్తిహీనులగు జనములమీదికి నేను వారిని పంపెదను
దోపుడుసొమ్ము దోచుకొనుటకును
కొల్లపెట్టుటకును వీధులను త్రొక్కించుటకును
నా ఉగ్రతకు పాత్రులగు జనులనుగూర్చి వారి కాజ్ఞాపించెదను.
అయితే అతడు ఆలాగనుకొనడు
అది అతని ఆలోచన కాదు;
నాశనము చేయవలెననియు
చాల జనములను నిర్మూలము చేయవలెననియు అతని ఆలోచన.
అతడిట్లనుకొనుచున్నాడు
– నా యధిపతులందరు మహారాజులు కారా?
కల్నో కర్కెమీషువలె నుండలేదా?
హమాతు అర్పాదువలె నుండలేదా?
షోమ్రోను దమస్కువలె నుండలేదా?
విగ్రహములను పూజించు రాజ్యములు నా చేతికి చిక్కినవి గదా?
వాటి విగ్రహములు యెరూషలేము షోమ్రోనుల విగ్రహములకంటె ఎక్కువైనవి గదా?
షోమ్రోనునకును దాని విగ్రహములకును నేను చేసి నట్లు
యెరూషలేమునకును దాని విగ్రహములకును చేయక పోదునా అనెను.

ప్రభువు యొక్క సందేశమేమిటి? "అష్షూరీయులకు శ్రమ, వారు నా కోపమునకు సాధనమైన దండము, నా దుడ్డుకఱ్ఱ నా ఉగ్రత వారిచేతిలో ఉన్నది" (5 వచనం). దేవుని ప్రజలపై తమ విజయం కేవలం దేవుడు నిర్ణయించాడన్న సంగతి అష్షూరు వారికి అర్థం కాలేదు.

*బయలుపరచబడిన* ధర్మశాస్త్రానికి వ్యతిరేకంగా యూదా పాపం చేసింది. దేవుడు ఏర్పాటుచేసుకున్న జనాంగం వారి పాపపు శిక్షను భరిస్తున్నారు అంటే వారికింకా లోతైన ప్రత్యక్షత యివ్వబడిందని అర్థం. ఏదెలావున్నా అష్షూరువారు వారి పాప శిక్షను వారు త్వరలో ఎదుర్కొనడం ఖాయం.

ఇక్కడ రెండు క్రియాపదాలు వాడబడినవి, 6 వచనం "పంపెదను" మరియు "ఆజ్ఞాపించెదను" అనే మాటలు అంటె, దేవుని ప్రజలను క్రమశిక్షణ పర్చడానికి అష్షూరుకి దైవికమైన అధికారం యివ్వబడిందని తెలుస్తుంది. అయితే అష్షూరు, రాజుకు మాత్రం, దేవుడు అన్ని దేశాలను తన అదుపులో ఉంచుచున్నాడన్నా సంగతి తెలియదు.

*కేవలం* తన సైన్యసమూహాల సామర్థ్యం వలననే తాను జయంపొందానంటూ అష్షూరు గర్వపడుతు గొప్పలు చెప్పుకుంటుంది (7, 8 వచనాలు). సైన్యములకధిపతియైన ప్రభువు తన ప్రణాళికను ద్విగుణీకృతం చేసుకోడానికి ఎలాంటి విధానాన్నయినా అనుసరించగలడు అన్న సంగతిని ఈ ప్రజలు అర్థం చేసుకోలేక పోవుచున్నారు.

అష్షూరు వారు జయించిన ఆరు పట్టణాలకు జతలు జతలుగా నామకరణం చేయడం 9వ వచనంలో గమనించవచ్చు. ఈ జతల్లో ఒక పట్టణమునుండి మరో పట్టణం దక్షిణంగా చాలా చాలా దూరంగా ఉనికి కలిగి యున్నాయి. కల్నో క్రీ.పూ. 738లో జయించబడింది. కర్కెమీషు క్రీ.పూ. 717, ఒర్నెతుపైనున్న హమాతు క్రీ.పూ. 720లో, అర్పదు 740లో, సమరయ 722లో, మరియు దమస్కు 732లో[3] జయించబడినవి.

10వ వచనములో చెప్పబడిన "విగ్రహములు ... విగ్రహములు ... విగ్రహములు ... విగ్రహములు" అనేవి మరియు 11 వచనములో ప్రజల యొక్క వేదాంత సంబంధమైన సమస్యకు అడ్డు పడుతుంది. అష్షూరీయులు అనుకొన్నదేమంటె కేవలం సైన్యబలం మాత్రమే విజయం చేకూర్చుతుందని, దేవుని ఆదీనంలో, ఆయన నాయకత్వంలో అన్ని జరుగుతాయని, అన్ని పరిస్థితులు ఆయన హస్తంలో యున్నాయన్న సంగతి వారు గ్రహించనే గ్రహించలేదు. "ఆత్మీయ అవివేకం" మరియు "విశ్వాస భ్రష్ఠత్వం" ఈ దేశాల పతనానికి దారి తీశాయి.[4]

### అష్షూరువారి అతిశయం మరియు ప్రభువు యొక్క ప్రత్యుత్తరం (10:12-19)

దేవుని ఉగ్రతకు ఒక పనిముట్టుగా అష్షూరు అభివర్ణించబడింది. ఈ శక్తివంతమైన అహంకార దేశం దేవుని యొక్క ఉగ్రతకు నాశనమైనదిగా వున్నాదనడానికి సాధనంగా నిలిచింది. ఈ అతిశయం అనే ఈ దుష్టలక్షణం 12 నుండి 14 వచనాల్లో అష్షూరు రాజులుకు ఆపాదించబడింది అన్న విషయం వారి చరిత్ర గ్రంథాల్లో అనువదించబడింది[5]

> కావున సీయోను కొండమీదను యెరూషలేము మీదను
> ప్రభువు తన కార్యమంతయు నెరవేర్చిన తరువాత
> నేను అష్షూరురాజుయొక్క హృదయగర్వమువలని ఫలమునుబట్టియు
> అతని కన్నుల అహంకారపు చూపులనుబట్టియు అతని శిక్షింతును.

అతడు – నేను వివేకిని
నా బాహుబలముచేతను నా బుద్ధిచేతను ఆలాగుచేసితిని
నేను జనముల సరిహద్దులను మార్చి వారి ఖజానాలను దోచుకొంటిని
మహా బలిష్ఠుడనై సింహాసనాసీనులను త్రోసివేసితిని
పక్షిగూటిలో ఒకడు చెయ్యివేసినట్టు
జనముల ఆస్తి నా చేత చిక్కెను.
ఒకడు విడువబడిన గుడ్లను ఏరుకొనునప్పుడు
రెక్కను ఆడించునదియైనను నోరు తెరచునదియైనను
కిచకిచలాడునదియైనను లేకపోవునట్లు
నిరభ్యంతరముగా నేను సర్వలోకమును ఏరుకొనుచున్నానని అనుకొనును.

అష్షూరు రాజు అతిశయించడం గమనించినట్లైతే లూకా 12:16-19లో[6] వున్న ధనవంతుడైన భాగ్యవంతుడు గుర్తొస్తాడు. అతనికి "నేను" అనే స్వార్థం నిండియున్నది. 13 మరియు 14వ వచనంలో చూచినట్లుయితే "నేను" మరియు "నా" అనే ఆపాదిత సర్వనామం ఎనిమిది పర్యాయములు కనిపిస్తుంది.

విర్రవీగే స్వభావాన్ని, అతిశయ స్వభావాన్ని దేవుడు అసహ్యించుకుంటాడు. అష్షూరువారి అతిశయాన్ని ఎంతో వివరణాత్మకంగా వివరించుటకు దేవునికి యెషయా ఉన్నాడు.

గొడ్డలి తనతో నరుకువాని చూచి అతిశయపడునా?
రంపము తనతో కోయువానిమీద పొగడుకొనునా?
కోల తన్నెత్తువానిని ఆడించినట్లును
దండము కఱ్ఱకానివానిని ఎత్తినట్లును ఉండును గదా?
ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా
బలిసిన అష్షూరీయులమీదికి క్షయరోగము పంపును
వారి క్రింద అగ్నిజ్వాలలుగల కొరవికట్టె రాజును.
ఇశ్రాయేలు యొక్క వెలుగు అగ్నియును
అతని పరిశుద్ధ దేవుడు జ్వాలయునగును;
అది అష్షూరు యొక్క బలురక్కసి చెట్లకును గచ్చ పొదలకును అంటుకొని ఒక్కదినమున వాటిని మ్రింగివేయును.
ఒకడు వ్యాధిగ్రస్తుడై క్షీణించిపోవునట్లుగా
శరీర ప్రాణములతో కూడా అతని అడవికిని
అతని ఫలభరితమైన పొలములకును కలిగిన మహిమను
అది నాశనము చేయును.
అతని అడవిచెట్లు శేషము కొంచెమగును
బాలుడు వాటిని లెక్క పెట్టవచ్చును.

"గొడ్డలి," "రంపము," "కోల," మరియు "దండము" (15 వచనం) అనునవి తమకు తాముగా నిస్సహాయంగా నిలుచునవి. ఏ హస్తమయితే వాటిని వాడుతుందో ఆ హస్తమే వీటికి శక్తినిస్తుంది. దేశాల విషయంలో కూడ ఇదే విధానమే: తెరవెనుకనున్న సమస్త శక్తి సామర్థ్యాలు అంతా దేవునివే.

యెరూషలేము మీదికి దండెత్తుతూ కదం త్రొక్కుచున్న అష్షూరు సైన్యాలు, వాస్తావానికి వారి పతనానికే పరుగులిడుతున్నాయని చెప్పవచ్చు. విజయం కేవలం ప్రభువుదే అంతే

గాని రాజైన హిజ్కియాది కాదు లేక అతని యుద్ధ వీరులది కాదు. 16నుండి 19 వచనాల వరకు వర్ణించబడిన విధ్వంసక వివరణలు యెషయా 37:36–38 మరియు 2 రాజులు 19:35–37 విభాగాల్లో నమోదు చేయబడినవి. ఒకే ఒక రాత్రి ప్రభువు యొక్క దూత 185,000 మందిని ఛేదించి నాశనం చేశాడు, వీరంతా యెరూషలేమును ముట్టడించి పట్టుకోవాలని పరుగులెత్తుతున్నవారే.

యెరూషలేము నొద్ద అష్షూరు సైన్యాన్ని దేవుడు సర్వనాశనం చేసి మడిచిపెట్టడంతో అష్షూరు వారి ప్రభావం పేరు ప్రతిష్ఠలకు తెరపడిపోయింది. ఒక శతాబ్దంలో అష్షూరువారు యిక ఉండనే ఉండరు. క్రీ.పూ. 612లో, రాజధానినగరమైన నీనెవె నాశనం చేయబడక పూర్వమునుండే క్రీ.పూ. ఏడవ శతాబ్దమంతటిలో వారి మిలటరీ ప్రభావం ఎంతో విపరీతంగా తగ్గిపోతూనేవుంది.

## ఇశ్రాయేలు శేషము (10:20–23)

> ఆ దినమున ఇశ్రాయేలు శేషమును
> యాకోబు కుటుంబికులలో తప్పించుకొనినవారును
> తమ్మును హతము చేసినవానిని ఇకను ఆశ్రయింపక
> సత్యమునుబట్టి ఇశ్రాయేలీయుల పరిశుద్ధదేవుడైన యెహోవాను
> నిజముగా ఆశ్రయించెదరు.
> శేషము తిరుగును, యాకోబు శేషము బలవంతుడగు దేవునివైపు తిరుగును.
> నీ జనులైన ఇశ్రాయేలు సముద్రపు ఇసుకవలె ఉండినను
> దానిలో శేషమే తిరుగును, సమూలనాశనము నిర్ణ యింపబడెను.
> నీతి ప్రవాహమువలె వచ్చును
> ఏలయనగా తాను నిర్ణయించిన సమూలనాశనము
> ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా
> సర్వలోకమున కలుగజేయును.

20 నుండి 23 వచనాల వరకు ఇశ్రాయేలీయుల శేషము గురించి మొదటి సారిగా పరిచయం చేయబడింది. దాని గురించే యెషయా పిలుపు (6:13)లో ప్రస్తావించడం జరిగినది. ఇక్కడ ఈ శేషము అనునది యెషయా కుమారుడైన షెయార్యాషూబు పేరులో కనిపిస్తుంది (7:3), అంటే ఆ పేరునకు అర్థమేమంటే, "శేషము తిరిగి వచ్చును" అని. తీర్పు అమలు జరిగిన తర్వాత శేషము తిరిగి వచ్చును అనే దేవుని వాగ్దానం నెరవేరుతుంది. E. Jenni గారు యిలా అంటున్నారు,

> పై చెప్పబడిన మాట వేదాంతపరంగా అర్థం చేసుకొనబడుచు, ఏదైతే పాప భూయిష్టమైనదో, భక్తిహీనమైనదో దానిపై పరిశుద్ధ దేవుని తీర్పును వివరిస్తుందో దీన్నే మరోకోణం నుండి చూచినట్లయితే యిది దేవుని కృప కరుణలను తెలిపింపజేస్తుంది. ఆయన తన రక్షణ ప్రణాళిక పట్ల పూర్తి నమ్మకంగా వ్యవహరించుచు; భయంకర తీర్పు నుండి కొంత శేషము (జనము) తప్పించుకొనేలా అనుమతించుచున్నాడు.[7]

అందుచేత "శేషము" అనే భావంలో ఒక ప్రక్క నష్టపరచే మరో ప్రక్క నిర్మాణాత్మకమైన ధ్వంద్వ విషయాలు ఉన్నాయి.

Roland de Vaux యిలా అంటున్నాడు, మొదట, “శేషము” అనగా ఆ భయంకర అపాయంనుండి తప్పించుకొనేవారి గురించి సూచిస్తుంది. ఆ తర్వాత ఈ పదం మెస్సీయాకు సంబంధించిన “నూతన ఇశ్రాయేలు” అని కూడా గ్రహింపవలసి యున్నది. రాను రాను ఈ ఇశ్రాయేలు “ఆత్మీయ ఇశ్రాయేలుగా” మారబోతుంది. అంటే చెదరిపోయినవారు, ఆయా దేశాల్లోనే మారుమనస్సు పొందిన ప్రజలు.[8]

ఈ శేషము అనే ప్రవచనంలో ఎంత ఆదరణ ఇమిడియున్నది సుమా! వారి వారి దుష్టత్వంవల్ల వారి మీదకొచ్చిపడే నాశనాన్ని గురించి ముందు సూచనలు తెల్పుచూ మరొక విషయం చెప్పబడింది. అయినప్పటికి ఆయా దేశాలనుండి, సముద్ర ద్వీపాలనుండి శేష జనాన్ని సమకూర్చడం జరుగుతుందని (11:11).

ఈ శేషము “ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడైన ప్రభువు మీద ఆధారపడుతుంది.” ఇక్కడ “ఆధారపడుట” అంటె, “ఆనుకొనియుండుట” అని అర్థం. అంటే పూర్తి విశ్వాసం, నమ్మకం అనే విషయం స్పష్టమవుతుంది. మానవులపై నమ్మికవుంచుట వారి శక్తిపై ఆధారపడడం వృథా కాని ప్రభువు మీద ఆధారపడడం ఎంతైనా శ్రేయస్కరం, స్థిరమైనది కూడా, ఆయన ఎల్లప్పుడు నమ్మదగినవాడు.

### అష్షూరు యొక్క పతనము ముందుగా సూచించబడింది (10:24-27)

ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు
– సీయోనులో నివసించుచున్న నా జనులారా,
ఐగుప్తీయులు చేసినట్టు అష్షూరు కఱ్ఱతో నిన్ను కొట్టి
నీమీద తన దండము ఎత్తినను వానికి భయపడకుము.
ఇకను కొద్ది కాలమైన తరువాత నా కోపము చల్లారును
వారిని నాశనము చేయుటకు నా ఉగ్రత తిరుగును.
ఓరేబు బండయొద్ద మిద్యానును హతము చేసినట్లు
సైన్యములకధిపతియగు యెహోవా
తన కొరడాలను వానిమీద ఆడించును.
ఆయన దండము సముద్రమువరకు వచ్చును
ఐగుప్తీయులు దండమెత్తినట్లు ఆయన దాని నెత్తును.
అ దినమున నీ భుజముమీదనుండి అతని బరువు తీసి వేయబడును
నీ మెడమీదనుండి అతని కాడి కొట్టివేయబడును.
నీవు బలిసినందున ఆ కాడి విరుగగొట్టబడును.

“అష్షూరు వారికి భయపడకుము” అంటూ ప్రవక్త ద్వారా దేవుడు సెలవిస్తున్నాడు (24 వచనం). దేవుని హస్తంలో ఆయన చెంత జీవించేవారు ఏ మానవ శత్రువులకు భయపడనవసరంలేదు, ఇదే యెషయా గ్రంధమంతటిలో స్పష్టంగా కనబడే అంశం.[9]

“కొద్దికాలమైన తరువాత” (25 వచనం) పై సంవత్సరాల తర్వాత అని తెలుస్తుంది. దేవుని ప్రజల సుధీర్ఘ చరిత్రలో యిది ఒక ఇసుమంత మాత్రమే.

అష్షూరు మీదికి తీర్పు దిగివస్తుందని దేవుడు వాగ్దానం చేశాడు (26, 27 వచనాలు) అది నిశ్చయమైనది. ఆయన ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వం నుండి ఎలా కాపాడి విడిపించినాడో అదే విధంగా తనకు నమ్మకస్థులైన శేషాన్ని అష్షూరు వారి బానిసత్వంనుండి

విడుదల చేస్తాడు.

## అష్షూరు దండయాత్ర ద్వారా గొప్ప భయం (10:28-32)

అష్షూరీయులు ఆయాతుమీద పడుచున్నారు
మిగ్రోను మార్గముగా పోవుచున్నారు
మిక్మషులో తమ సామగ్రి ఉంచుచున్నారు
వారు కొండసందు దాటి వచ్చుచున్నారు
రామా వణకుచున్నది గెబలో బసచేతము రండని అనుచున్నారు
సౌలుగిబ్యా నివాసులు పారిపోవుదురు.
గల్లీములారా, బిగ్గరగా కేకలువేయుడి
లాయిషా, ఆలకింపుము
అయ్యయ్యో, అనాతోతు
మద్మేనా జనులు పారిపోవుదురు
గిబానివాసులు పారిపోదురు
ఈ దినమే దండు నోబులో దిగును
ఈ దినమే సీయోను కుమారి పర్వతమను యెరూషలేము కొండమీద వారు తమ చెయ్యి ఆడించుదురు.

28 వచనం నుండి 32 వరకు గమనించినట్టయితే అష్షూరు దండ యాత్ర గురించి వివరించబడింది. అనగా యెరూషలేముకు ఉత్తరంగా పదిహేను మైళ్ళ దూరంగా బెన్యామీను వంశానికి ప్రత్యేకింపబడిన భూ భాగంగుండా కొండలెక్కుతు దిగుతూ అష్షూరు సైన్యాలు యెరూషలేం ద్వారాలను చేరుకోవడం గురించి అభివర్ణించబడింది. ఇక్కడ ఉదహరించబడిన పన్నెండు గ్రామాల్లో ఏడు గ్రామాలు మాత్రమే స్పష్టంగా గుర్తించగలరు. ఈ గ్రమాన్ని బెన్యామీను తెగకు పంచియిచ్చిన పరిగణాల్లోనేవున్నాయి. గిబియా మరియు మిగ్రోన్‌వారు సౌలుతో చేయిగలిపారు (1 సమయేలు 14:2). గెబా, అనాతోతు, మరియు నోబు ఈ మూడు పట్టణాలు అహరోను వంశానికి పంచిపెట్టబడినవి (1 దినవృత్తాంతములు 6:57, 60; 1 సమూయేలు 22:19). సహజంగా సైన్యాలు పశ్చిమ తీరాలనుండి వచ్చి దండెత్తేవారు ఎందుచేతనంటే, అదెంతో ప్రయాణానికి అనుకూలం, సుళువు కాబట్టి. కాని యిక్కడ వారి సైన్యాలు కొండ ప్రాంతాలనుండి రావడం గమనార్హం.

దీనిద్వారా ఆ పట్టణాల్లో గ్రామాల్లో ఏం జరిగిందో వాక్యంలో నేరుగా వ్రాయబడియున్నది. వారు "భయకంపితులైనారు," "బిగ్గరగా ఏడ్చినారు," మరియు "ఆశ్రయాన్నివెదుకుచున్నారు," మానవతా రీత్యా తప్పించుకోడానికి మార్గమే లేదు. కేవలం ఈ సమయంలో దేవుడే ఆదుకోవాలి.

## దేవుడే రక్షణ కల్పించాడు (10:33, 34)

చూడుడి ప్రభువును సైన్యముల కధిపతియునగు
యెహోవా భీకరముగా కొమ్మలను తెగగొట్టగా
మిక్కిలి యెత్తుగల చెట్లు నరకబడును ఉన్నతమైనవి పడిపోవును.
ఆయన అడవి పొదలను ఇనుపకత్తితో కొట్టివేయును

లెబానోను బలవంతుడైన యొకనిచేత కూలిపోవును.

"ఒక సార్వభౌముని కలిసేంతవరకు అష్షూరు వారు ఒక సార్వభౌమ అధికారంగా" చెలామణి అయినారు.[10] ఒక మహావృక్షాన్ని నరికినట్లుగా శత్రువును నేలకూల్చువాడు "సైన్యముల కధిపతియైన యెహోవా," "మహా శక్తిమంతుడాయనే" (33, 34 వచనాలు). ఈ విధంగా చేసి ఆయన యెరూషలేముకు ఉపశమనం కలిగిస్తాడు.

కేదారు అడవులలో లెబానోను శ్రేష్ఠమైన ప్రతిష్ఠాత్మకమైనది. బాల్‌బెక్ అనే ప్రాంతంలో కొన్ని శ్రేష్ఠమైన లెబానోను వృక్షాలు ఇప్పటికీ నిలిచియున్నాయి. ఒకానొక సమయంలో ఆ దేశంలోను పర్వత శిఖరాల నిండా కేదారూ, మస్తకి వృక్షాలు నిండారవుండేవి. ఏదో ఒక సామెత చెప్పినట్లు "బలవంతుడైన ఒకడు ... ఇనుపకత్తితో ..." తన ఇనుప గొడ్డలితో ఈ వృక్షాలన్నింటిని నరికివేసిన తర్వాత లెబానోను అడవివలె అది నిరాధారంగా కనిపిస్తుంది.

---

సూచనలు

[1]ఈ శీర్షికను John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 260 నుండి తీయబడింది. [2]Paul T. Butler, *Isaiah,* vol. 1, Bible Study Textbook Series (Joplin, Mo., College Press, 1975), 184. [3]"యెషయా 13–23లోని దేశాల ప్రవచనాలు" అనే పాఠములోని పఠమును చూడు. ఈ అష్షూరు పట్టణాల గూర్చిన వివరాలు బైబిల్ డిక్షనరిలోను మరియు యన్‌సైక్లోపీడియాలో లభిస్తాయి. [4]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 114. [5]James B. Pritchard, ed., *Ancient Near Eastern Texts Relating to the Old Testament,* 3d ed. (Princeton: University Press, 1969), 275-301లో ఉదాహరణలను యిచ్చాడు. [6]లూకా 12లోని ఉపమానములో నామవాచకం పదనకొండు సార్లు కనిపిస్తుంది. [7]E. Jenni, "Remnant," in *The Interpreter's Dictionary of the Bible,* ed. George Arthur Buttrick (Nashville: Abingdon Press, 1962), 4:32. [8]R. de Vaux, *Revue Biblique* 42 (1933): 539. [9]చూడు 40:9; 41:10, 13 14; 51:7; 54:4. [10]Motyer, 120.

---

## వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ దయాకరుణలు కనబడని వేళ ❖❖❖
### (10:1–4)

అక్కరలోవున్న వారి ఆక్రందనం ఆలకించక పెడచెవిని పెట్టడం అనే భయంకరమైన పాపాన్ని గురించి యెషయాలో చర్చించబడింది. మనం ఒకరి గురించి ఒకరం శ్రద్ధ తీసుకోవాలన్నదే దేవుని ఉద్దేశం. కరుణలేని కరడు గట్టిన హృదయాలను చూసి దేవుడెంతగానో నొచ్చుకుంటున్నాడు. ఇక్కడ మనం ఎంతో దీనమనస్సుతో మనలను మూడు విధాలుగా ప్రశ్నించుకోవాలి.

*మనకు గనుక కరుణా హృదయం లేనట్లయితే ఆ తీర్పు దినాన మన మేంచేస్తాం? యెషయా యిలా అడుగుచున్నాడు,* "దర్శనదినమున దూరమునుండి వచ్చు ప్రళయదినమున మీరేమి

చేయుదురు? సహాయమునొందుటకు ఎవరియొద్దకు పారిపోవుదురు? మీ ఐశ్వర్యమును ఎక్కడ దాచుకొందురు?" (3 వచనం). అతని ఉద్దేశమేమంటే, అక్కరలోవున్నవారి గురించి నీవు పట్టించుకోనట్లయితే, నీకు నీవే అక్కరలో వున్నప్పుడు ఎవరికి చెప్పుకుంటావు? నీవు నాశనపు కోరల్లో యిరుక్కొని యున్నాప్పుడు నీవు ఏమని మొఱ్ఱపెట్టుకుంటావు? "ప్రభువా నన్ను కాపాడు, ఎందుకంటె, నేను కూడా యితరులను కాపాడినాను" అని నీవు చెపుతావా సుమా! అందుకు ప్రభువు ఎలా వ్యవహరిస్తాడనగా, యితరులను నీవు ఎలా పరామర్శించావో అలాగే నిన్ను కూడా ఆయన చూస్తాడు, పరామర్శిస్తాడు. "కనికరము చూపనివాడు కనికరము లేని తీర్పు పొందును; కనికరము తీర్పును మించి అతిశయపడును" (యాకోబు 2:13). నీవు గనుక దయ చూపించ లేకపోయావంటె, నీకు కూడా దయచూపించబడదు సుమా!

*నీలో గనుక దయకరుణలు లేనట్లయితే, యిక ఎవరి దగ్గరకు సహాయాని కెళ్ళగలవు.* అందుకే యెషయా అంటున్నాడు "దర్శనదినమున దూరమునుండి వచ్చు ప్రళయ దినమున మీరేమి చేయుదురు? సహాయము నొందుటకు ఎవరియొద్దకు పారిపోవుదురు? మీ ఐశ్వర్యమును ఎక్కడ దాచుకొందురు?" (3 వచనం). ప్రేమ, దయా, జాలిగల దేవుడొక్కడే నీకు సహాయము చేయగలవాడు. అనాథల పట్ల విధరాండ్ర యెడల ఆయన హృదయం జాలితో నిండిపోతుంది. ఎవరైతే వారిని కరుణించరో వారికి ఆయన తీర్పు తీర్చుతాడు. నీ సహాయం కొరకు అక్కరలో వున్నవారి ఆక్రందనను నీవు పెడచెవిని బెట్టినావు గనుక నీవు అక్కరలో కేకలు వేసినప్పటికి ఆయన కూడా పెడచెవిని పెడతాడు. ఈ విధమైన స్వభావంతో జీవించుచున్నావంటే చివరకు ఎవరూ నిన్ను ఆదుకొని సహాయం చేసేవారుండరు.

*నీకు గనుక జాలి కరుణలు లేనట్లయితే నీ ఆస్థిపాస్తులు నిన్నెందుకు ఆదుకుంటాయి?* ఇతరుల పట్ల శ్రద్ధవహించని వారిని చివరకు వారి ఆస్తి వారిని ఆదుకోదు సుమా! దానిని తీసుకెళ్ళి ఏమీ చేసుకుంటావు? దాన్ని ఎక్కడ దాస్తావు? పెట్టుబడి పెడతావు? దయ లేని వానికి భవిషత్‌లో కూడా ఎవరూ దయచూపరు. అతడిలా అన్నాడు, "వారు చెరపట్టబడినవారి క్రింద దాగుకొనుచున్నారు హతులైనవారి క్రింద కూలుచున్నారు ఈలాగు జరిగినను యెహోవా కోపము చల్లారలేదు అయన బాహువు ఇంకను చాపబడియున్నది" (4 వచనం). చివరకు అతడు దిక్కులేని చావు చస్తాడు.

ఈ వాక్యభాగంలో చెప్పబడినవారు; అక్కరలో యున్నవారియెడల వారి హృదయాలు కఠినం చేసుకుంటున్న. నాయకులు, పెద్దలు వారు అక్కరలోవున్న వారిని ఆదుకొనడానికి బదులు వారు వారి హృదయాన్ని కఠినం చేసుకుంటున్న వారు. యెషయా యిలా అంటున్నాడు, "విధవరాండ్రు తమకు దోపుడు సొమ్ముగా ఉండవలెననియు తలిదండ్రులులేనివారిని కొల్లపెట్టుకొనవలెననియు కోరి న్యాయవిమర్శ జరిగింపకుండ దరిద్రులను తొలిగించుటకును నా ప్రజలలోని బీదల న్యాయమును తప్పించుటకును అన్యాయపు విధులను విధించువారికిని బాధకరమైన శాసనములను వ్రాయించువారికిని శ్రమ" (1, 2 వచనాలు). దేవుని ప్రజలం అని చెప్పుకునే వాళ్ళలో యిలాంటి వైఖరి నడవడి వుండడం ఎంతో అసహ్యమైన విషయం. ఈలాంటి నాయకులు దేవుని హృదయానికెంతో సన్నిహితులుగా ఆయన ఉద్దేశమేంటో కనుక్కోగలవారు.

మనం వ్యతిరేఖ వైఖరి నుండి అనుకూలవైఖరికి కదిలిపోవుదుముగాక! కీర్తనలు 41 ఈ విధంగా చెబుతుంది,

బీదలను కటాక్షించువాడు ధన్యుడు
ఆపత్కాలమందు యెహోవా వానిని తప్పించును
యెహోవా వానిని కాపాడి బ్రదికించును
భూమిమీద వాడు ధన్యుడగును
వానిశత్రువుల యిచ్ఛకు నీవు వానిని అప్పగింపవు.
రోగశయ్యమీద యెహోవా వానిని ఆదరించును
రోగము కలుగగా నీవే వానిని స్వస్థపరచుదువు
(1-3 వచనాలు).

పై మూడు ప్రశ్నలు మనలనుద్దేశించి మనకు వేయబడకుండా వుండాలంటే మనమేంతో జాగ్రత్త పడవలిసియున్నది, మనలో దయార్ద్ర హృదయాన్ని కలిగియుండేలా చూచుకోవాలి.

## ❖❖❖ దేవుడు యిష్టపడని సేవకుడు ❖❖❖
## (10:5-34)

దేవుడు తన కోపాగ్నిని కనబరచడానికి అష్షూరు వారిని ఒక శిక్షాధండముగా వాడుకున్నాడు. అష్షూరు దానిని గ్రహించలేదు, ఒకవేళ ముందుగా తెలుసుకొని యున్నట్లయితే దేవుని ప్రణాళికకు అంగీకరించి యుండేది కాదు. వారి కిష్టమొచ్చిందల్లా వారు చేయగలుగుతున్నామని, వారి ప్రణాళిక, ప్రయత్నాలవల్ల అన్ని వారి ఇష్టానుసారంగా చేయగలుగుతున్నాము అని ఈ శక్తివంతమైన దేశప్రజలనుకున్నారు కాని తెరచాటునుండి దేవుడు తన కార్యక్రమాలను, ఉద్దేశాలను నేరవేర్చుకుంటున్నాడన్న సంగతి వారికి తెలియడం లేదు; అష్షూరు దేశం అనుకున్నదేమిటంటె, తానెవరికి జవాబుదారి కానే కాదు. అంతా తన మాటే చెలామణి అవుతుంది అనుకొంది; కాని ఏ విధంచేతైనా అష్షూరును దేవుడు తనకు యిష్టంలేని, యిష్టపడని సేవకునిగా చేశాడు.

ఈ సత్యమెంతో ఆశ్చర్యకరమైంది దాని గురించిన పూర్వాపరాలను ధ్యానిద్దాం.

*దేవుని సార్వభౌమ అధికారాన్ని ఆయన చిత్తాన్ని ఈ సత్యం వెలుగు లోనికి తీసుకొస్తుంది.* వ్యక్తులేమి తలంచినా దేశాలు ఏమి ఉద్దేశించినా దేవుడు మాత్రం తన ఉద్దేశాన్ని చిత్తాన్ని తప్పక నెరవేర్చుకుంటాడు. అష్షూరు తనేదో సాధించిందని గప్పలు కొట్టుకుంటుంది గాని దేవుడే నిజమైన రాజైయున్నాడు. ఆయనొక్కడే సార్వభౌముడు. ఆయన ఇశ్రాయేలును క్రమశిక్షణ చేయుడానికే దేవుడు అష్షూరును ఒక బలమైన రాజ్యంగా ఒక స్థితికి తీసుకొచ్చాడు. యెషయా ఇలా అంటున్నాడు, "గొడ్డలి తనతో నరుకువాని చూచి అతిశయపడునా? రంపము కోయువానిమీద పొగడుకొనునా? కోల తన్నెత్తువానిని ఆడించినట్లును దండము కఱ్ఱ కానివానిని ఎత్తినట్లును ఉండును గదా?" (15 వచనము). ఇక్కడ అష్షూరులో ఏ ప్రత్యేకత యేమి లేదు గాని అంతా దేవునిదే, ఆయన హస్తాల్లోనే విశ్వమంతావున్నది. ఆయన తన యిష్టానుసారంగా ఒకరిని లేపువాడు ఒకరని త్రోక్కివేయువాడు ఆయనే.

*ఇంకా ముందుకు చూచినట్టయితే మనిషి యొక్క ప్రత్యేకత అంటూ ఏమీ లేదు.* ఇక్కడ అష్షూరువారి విర్రవీగుతనాన్ని గమనించండి:

అతడు - నేను వివేకిని నా బాహుబలముచేతను నా బుద్ధిచేతను ఆలాగుచేసితిని నేను జనముల సరిహద్దులను మార్చి వారి ఖజానాలను దోచుకొంటిని మహా బలిష్ఠుడనై

సింహాసనాసీనులను త్రోసివేసితిని పక్షిగూటిలో ఒకడు చెయ్యివేసినట్టు జనముల ఆస్తి నా చేత చిక్కెను. ఒకడు విడువబడిన గుడ్లను ఏరుకొనునప్పుడు రెక్కను ఆడించునదియైనను నోరు తెరచునదియైనను కిచకిచలాడునదియైనను లేకపోవునట్లు నిరభ్యంతరముగా నేను సర్వలోకమును ఏరుకొనుచున్నానని అనుకొనును (13బి, 14 వచనాలు).

ఈ వాక్య భాగం అష్షూరు గర్వాన్ని వర్ణిస్తుంది. అష్షూరు తన కండలు విప్పుతూ సవాలు చేస్తుంది. విజయం తమదే, వారే కిరీట ధారులమని విజయ ఢంకావాయించుకుంటు పిలాతు ముందు యేసు ఏమని చెప్పియున్నాడో అదే మాటలను దేవుడు పిలాతుతో చెప్పినాడు. "నేను నీకు శక్తియిస్తెనే గాని నీకై నీకు ఎలాంటి శక్తిలేదు" అన్నాడు.

*దీనికితోడు, ప్రభువు యొక్క నీతి న్యాయాలను గురించి ఈ సత్యం విశదీకరిస్తుంది.* ఇశ్రాయేలుకు తీర్పు తీర్చాలని దేవుడు ఉద్దేశించాడు ఆ పని చేయడానికి ఆయన అష్షూరును వాడుకుంటాడు. ఆయన ఇశ్రాయేలీయులకు తీర్పు తీర్చిన తర్వాత అష్షూరు వారికి కూడ తప్పక తీర్పు తీరుస్తాడు. ఆయన కున్న నీతి న్యాయాలకు అది ప్రతీకగా నిలుస్తుంది. యెషయా యిలా అంటున్నాడు, "ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా బలిసిన అష్షూరీయులమీదికి క్షయరోగము పంపును వారిక్రింద అగ్ని జ్వాలలుగల కొరవికట్టె రాజును" (16 వచనం). దేవునిపై తిరుగుబాటు చేసే అష్షూరు దేశం ఆయన కోపాగ్ని క్రిందికి తప్పక వస్తుంది.

*అలాంటప్పుడు, యిక్కడ ఒక శ్రేష్ఠమైన సత్యం బయలుపడుతుంది*: దేవుడు అష్షూరును తన యొక్క శిక్షా దండముగా వాడుకున్నాడు. అలా చేశాడు అంటే అష్షూరు ప్రజలయొక్క చెడ్డ స్వభావాలను ఆయన చూచి చూడనట్లు వదలి వేస్తున్నాడని కాదు సుమా! వారిని వాడుకున్న తర్వాత వారిని శిక్షిస్తాడు కూడ. ఆయా దుష్ట రాజులను, దేశాలను శిక్షించిన రీతిగానే అష్షూరును కూడ దేవుడు శిక్షిస్తాడు. అదే దేవుని న్యాయానికున్న గుణలక్షణం. అష్షూరు తన బలాన్ని గురించి పొంగి పోయి అతిశయపడింది, కాని ఆ బలాన్ని శక్తిని ప్రసాదించిన దేవుడు అష్షూరు తన శక్తిని ఎలా వాడిందో ఆ పక్షంగా దాన్ని లెక్క అడుగుటకు సిద్ధంగాయున్నాడు.

*మరో ముఖ్యమైన విషయ మేమంటే, దేవుని శిక్షకుతోడు దయాకరుణలు తోడైయుంటాయి.* దేవుడు న్యాయవంతుడు మాత్రమే కాదు ఆయన కరుణామయుడు కూడ, అష్షూరును వాడుకొవడంలో ఆయన కరుణామయుడని అర్థం అవుతుంది. మరియు ఆయన అష్షూరును వాడుకోవడంలో ఆయన తనకోసం శేషాన్ని కాపాడుకోవడంతో అది వెల్లడవుతుంది.

ఆ యొక్క శేషము గురించి ఈ అధ్యాయంలోని తరువాత భాగంలో యెషయా ప్రస్తావిస్తాడు. ఇలా అంటున్నాడు, "ఆ దినమున ఇశ్రాయేలు శేషమును యాకోబు కుటుంబికులలో తప్పించుకొనినవారును తమ్మును హతము చేసినవానిని ఇకను ఆశ్రయింపక సత్యమును బట్టి ఇశ్రాయేలీయుల పరిశుద్ధదేవుడైన యెహోవాను నిజముగా ఆశ్రయించెదరు" (20 వచనం). ఒక వేళ ఇశ్రాయేలుకు శిక్షవిధించి అష్షూరు వారి చెరలోకి వారిని పంపించినప్పటికి ఆయన తన కోసం నమ్మకమైన శేషాన్ని తన నామం నిమిత్తం అట్టిపెట్టుకుంటాడు. ఆయన ఎల్లప్పుడు అదే చేస్తాడు. జల ప్రళయం వచ్చినప్పుడు ఆయన నోవహును శేషంగా వుంచాడు. సొదొమ గొమొఱ్ఱాలు నాశనం చేయబడినప్పుడు ఆయన లోతును ప్రక్కకు పెట్టుకున్నాడు. అందుచేత నీతి న్యాయాల క్షేత్రంలో లేదా చీకటి ఆకాశంలో తళ తళ మిల మిల మెరిసే నక్షత్రంలా దేవుని కరుణ ప్రత్యక్షంగా నిలుస్తుంది.

### ❖❖❖ ఓరేబు అను బండ ❖❖❖
### (10:24-26)

యెషయా 10:24-26లో దేవుని ప్రజలకు యెషయా ఒక సందేశాన్ని యిస్తున్నాడు. "భయపడవద్దు" అంటూ ఆయన చెబుతున్నాడు. ఐగుప్తీయులతో అష్షూరు వారిని పోల్చి యిలా చెబుతున్నాడు, "ఓరేబు బండయొద్ద మిద్యానును హతము చేసినట్లు సైన్యములకధిపతియగు యెహోవా తన కొరడాలను వానిమీద ఆడించును. ఆయన దండము సముద్రమువరకు వచ్చును ఐగుప్తీయులు దండమెత్తినట్లు ఆయన దాని నెత్తును" (26 వచనం).

"ఓరేబు బండ" అనునది గిద్యోనుకు అనుబంధంగాయున్నదని గుర్తుచేస్తుంది. అతడు మిద్యానీయులను ఓడించాడు. న్యాయాధిపతుల గ్రంథంలోని 7వ అధ్యాయంలో మిద్యానీయులపై ఇశ్రాయేలీయులకు విజయాన్ని ప్రభువు అనుగ్రహించడం గురించి చెబుతుంది. గిద్యోను తన సైన్యాన్ని మూడు వ్యూహాలుగా విభజించాడు, వాళ్ళంతా బూరలు ఊదినారు, పెద్దగా కేకలు వేశారు, కుండలు పగుల గొట్టారు. మిద్యానీయులు భయకంపితులైనారు, అప్పుడు గిద్యోను ప్రజలు వారిని తరిమి తరిమి కొట్టినారు.

అప్పుడు గిద్యోను ఎఫ్రాయిము మన్య దేశమంతటికి సమాచారాన్ని పంపించాడు. "గిద్యోను ఎఫ్రాయిమీయుల మన్యదేశమంతటికిని దూతలను పంపి - మిద్యానీయులను ఎదుర్కొనుటకు వచ్చి, బేత్బారావరకు వాగులను యొర్దానును వారికంటె ముందుగా పట్టుకొనుడని చెప్పియుండెను గనుక, ఎఫ్రాయిమీయులందరు కూడుకొని బేత్బారావరకు వాగులను యొర్దానును పట్టుకొనిరి" (న్యాయాధిపతులు 7:24). వెంటనే ఎఫ్రాయిము మనుషులు సమావేశపర్చబడినారు, వారు బేత్బారా వరకు వాగులను యొర్దానును పట్టుకొన్నారు, ఈ విధంగా మిద్యానీయులను క్షేమంగా దాటకుండా చేశారు. వారు, మిద్యాను అధిపతులను ఓరేబు, జెయేబులను పట్టుకున్నారు. "మరియు వారు మిద్యాను, అధిపతులైన ఓరేబు జెయేబు అను ఇద్దరిని పట్టుకొని, ఓరేబు బండమీద ఓరేబును చంపిరి, జెయేబు ద్రాక్షల తొట్టియొద్ద జెయేబును చంపి మిద్యానీయులను తరుముకొనిపోయిరి. ఓరేబు జెయేబుల తలలను యొర్దాను అవతలికి గిద్యోను నొద్దకు తెచ్చిరి" (న్యాయాధిపతులు 7:25).

యెషయాలో చెప్పబడిన "ఓరేబు బండ" అనే దాన్ని యెషయా 10వ అధ్యాయంలో మరలా గుర్తు చేయబడినది. వాస్తవానికి, ఈ అధ్యాయంలో గిద్యోను యొక్క ఘన విజయం గురించి మూడు మార్లు చెప్పబడింది. దేవుని ప్రజలు వారి విజయంలో ఎక్కడా లేని ఆనందాన్ని పొందగలరు అన్న సత్యాన్ని వివరిచండానికి యెషయా ఈ ఉదాహరణ వాడుకున్నాడు.

"ఆ దినమున నీ భుజముమీదనుండి అతని బరువు తీసి వేయబడును నీ మెడమీద నుండి అతని కాడి కొట్టివేయబడును నీవు బలిసినందున ఆ కాడి విరుగగొట్టబడును" (యెషయా 10:27). ఇశ్రాయేలీయులు అప్పటినుండి అన్ని విధాల శక్తిమంతులై సర్వంతో ముఖాభివృద్ధి చెందియున్నారు.